17
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
19 ఆదివారం, మే 2024 పేజీలు: 08

## సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

### జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్



కడప క్రైం. మేజర్‌న్యూస్ : జూన్ నెల 4 న కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ శనివారం స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అధికారులతో సూక్ష్మ స్థాయిలో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి కౌంటింగ్ సందర్భంగా క్షేత్ర స్థాయిలో ఎక్కడెక్కడ, ఎవరు, ఎలా విధులు నిర్వహించాలో ఆదేశాలిచ్చారు. కౌంటింగ్ నేపథ్యంలో జూన్ నెల 1 నుండి 6 వరకూ ఎలాంటి ఊరేగింపులు, విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదనిఎస్.పితెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగానే రాజకీయ నేతల గృహనిర్బంధాలు, జిల్లా బహిష్కరణ అమలు చేయడం జరుగుతుందని ఎస్.పి వివరించారు. ఎవరైనా శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే వారిపై కూడా నాన్ బెయిలబుల్ సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ పేర్కొన్నారు. సమావేశంలో కడప డి.ఎస్.పి ఎం.డి షరీఫ్, ఎస్.బి ఇన్స్పెక్టర్ జి.రాజు, వన్ టౌన్ సి.ఐ సి.భాస్కర్ రెడ్డి, నగరంలోని సి.ఐలు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

# మదనపల్లెలో నువ్వా.. నేనా..





### జిల్లా కేంద్రం అంశం టిడిపికి కలిసి వచ్చిందా?
### పెద్దిరెడ్డి కుటుంబ ప్రభావం వైసీపీకి గెలుపునిచ్చెనా?
### మైనార్టీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చింది ఎవరు?
### అసెంబ్లీలో అడుగు పెట్టమన్నా మైనార్టీ ఎమ్మెల్యే ఎవరో?

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : మదనపల్లి ఎక్కడా లేనివిధంగా అత్యంత రసవత్తరమైన పోలింగ్ జరిగిన నియోజకవర్గం. సాక్షాత్తు టిడిపి అధినేత, వైకాపా అధినేతలు ఈ నియోజకవర్గంలో పర్యటించి ఒకరు జిల్లా కేంద్రం చేస్తామని హామీ ఇస్తే, మరొకరు చాలా అభివృద్ధి చేశాం మరింత అభివృద్ధి చేస్తామని హామీలు గుప్పించారు. అయితే ప్రస్తుతం ఈ నియోజకవర్గంలో వైకాపా తరపున నిషార్ అహ్మద్, టిడిపి తరపున షాజహాన్ భాష బరిలో ఉన్నారు. ఇద్దరూ మైనార్టీ వర్గానికి చెందినవారు కావడం, మదనపల్లిలో భారీగా మైనార్టీ ఓటర్లు ఉండడంతో ప్రస్తుతం మైనార్టీలు ఎటువైపు మొగ్గు చూపారా అంటూ పలువురు విశ్లేషణ చేస్తున్నారు. దీనికి తోడు మదనపల్లికి ఆనుకుని ఉన్న నియోజకవర్గాలకు సంబంధించిన వారే పార్లమెంట్ సభ్యులుగా పోటీ చేస్తూ ఉండడం, ఒకరు వైకాపాలో కీలకంగా ఉన్న పెద్దిరెడ్డి ఫ్యామిలీ సభ్యుడు కావడం, మరొకరు మాజీ ముఖ్యమంత్రి, మదనపల్లికి సుపరిచితుడు నల్లారి కిరణ్

మిగతా 8 లో

## అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

### ఊరేగింపులు, టపాసులు కాల్చడానికి అనుమతి లేదు
### డీఎస్పీ వినోద్ కుమార్



పులివెందులటౌన్, మేజర్‌న్యూస్: పులివెందుల పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు పులివెందుల డీఎస్పీ వినోద్ కుమార్ తెలిపారు. శనివారం స్థానిక అర్బన్ పోలీస్ స్టేషన్‌లో సబ్ డివిజన్ పరిధిలోని సీఐలతో కలిసి విలేకరులసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వినోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు ఎవరైనా ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. పులివెందుల పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో 19 సమస్యాత్మక గ్రామాలుగా గుర్తించామని, ఇప్పటికే ఆ గ్రామాలలో పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశామన్నారు. పులివెందుల సబ్ డివిజన్ పరిధిలో 440 మంది రౌడీ షీటర్లు ఉన్నారని వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని, ఇప్పటికే ప్రతి రోజు రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. కొంతమంది రౌడీ షీటర్ల పై పీడీ యాక్ట్ కేసు నమోదు చేశామన్నారు. అలాగే అన్ని రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా పోలీసులకు సహరించాలన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టిన వ్యక్తులపై, ఆ పోస్టులను షేర్ చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. జూన్ 4న ఎన్నికలు ఫలితాలు రానున్నాయని, ఆరోజున ఎవరైనా కొత్త వ్యక్తులు కనబడితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎన్నికల ఫలితాలు అనంతరం ఎవరు కూడా బాణాసంచా పేల్చవద్దని ర్యాలీలు, ఊరేగింపులను నిషేధించామన్నారు. ఎన్నికల కోడ్ ఎత్తివేసేంత వరకు ఎలాంటి

## విజయం కూటమిదే

### చంద్రబాబును కలిసిన ముక్కారూపానంద రెడ్డి
### రైల్వేకోడూరు పరిస్థితులపై వివరణ



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోనూ, రైల్వే కోడూరు నియోజకవర్గంలోనూ కూటమిదే విజయమని, అతి త్వరలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని రైల్వే కోడూరు టిడిపి ఇన్‌చార్జ్ ముక్కారూపానంద రెడ్డి తెలియజేశారు. పోలింగ్ అనంతరం మొదటిసారిగా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆయన మర్యాదపూర్వకంగా కలిసి, రైల్వేకోడూరు నియోజకవర్గంలో పోలింగ్ పరిస్థితిని, పోలింగ్ సందర్భంగా తలెత్తిన సమస్యలను, గెలుపు అవకాశాలను సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా రూపానంద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రాబోతుందని, రైల్వే కోడూరు లో కూడా జనసేన జెండా ఎగరబోతుందని, చంద్రబాబు కూడా ఎన్నికల పోలింగ్ పై సంతృప్తిని వ్యక్తం చేశారని ఆయన తెలియజేశారు. పోలింగ్ సందర్భంగా వైసిపి నాయకులు చేసిన దాడులు ప్రజాస్వామ్యాన్ని అపహాశ్యం చేశాయని, అందుకే ఫలితాల వరకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయం పాటిస్తూ జాగ్రత్త వహించాలని, ఓటమి భయంతో దాడులు చేసే అవకాశం ఉందని, ఇదే విషయాన్ని చంద్రబాబు కూడా కార్యకర్తలకు తెలియజేయమని తెలిపారని, కాబట్టి ప్రతి ఒక్కరు సమన్వయంతో వ్యవహరించాలని, జూన్ 4వ తేదీ వచ్చే ఫలితాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సరికొత్త ప్రభుత్వంతోపాటు సరికొత్త పాలన అందుబాటులోకి వస్తుందని ఆయన తెలియజేశారు.

# కుందూలో ప్రవహిస్తున్న వర్షం నీరు

## రాజోలి ఆనకట్ట నుండి 862 క్యూసెక్కులు నీరు విడుదల



రాజుపాళెం,మేజర్ న్యూస్: ఎగువ ప్రాంతంలోని నంద్యాల జిల్లా ఆ పరిసర ప్రాంతాల్లో కురిసిన వర్షాల వల్ల కుందూ నదిలో వర్షపు నీరు ప్రవహిస్తోంది. కడప జిల్లా సరిహద్దులోని రాజోలి ఆనకట్ట నుండి స్టవర్ వెన్స్ ద్వారా 862 క్యూసెక్కులు కుందూనదిలోకి మీరు విడుదల చేస్తున్నట్లు సంబంధిత ఇరిగేషన్ అధికారులు తెలిపారు.9.7 అడుగుల ఎత్తులో ఉన్న రాజోలు ఆనకట్టకు వర్షపు నీరు వచ్చి చేరింది. స్టవర్ వెన్స్ నుంచి విడుదలయ్యే నీరే కాకుండా ఆనకట్ట వద్ద ఒక అడుగు ఎత్తు నీటి పరిమాణం పెరిగితే మరింత వర్షం నీరు కుందూ నదిలోకిచేరే అవకాశం ఉంది. గత ఏడాది వర్షాలు లేకపోవడంతో నీటి చుక్క లేక కుందూనది ఎడారిని తలపించింది.ప్రస్తుత వేసవికాలంలో ఎండిపోయిన కుందూనదికి గత నెలలో అవుకు రిజర్వాయర్ నుంచి ఉయ్యాలవాడ-పెద్దమడియం మండలాల మధ్యలో ఉన్న పాలేరు వాగు ద్వారా ఇరిగేషన్ అధికారులు నీటిని తరలించారు.ఆ నీరు ఎండిపోయినకుందూనదిలో జాలుగా ప్రవహించింది. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి ఎగువ ప్రాంతం నుంచి వచ్చిన వర్షపు నీటి ద్వారా కుందూనదిలో ఓ మాదిరి నీరు ప్రవహిస్తోంది

# కామిశెట్టి బాబూ... ఖబడ్దార్



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్ వైఎస్సార్సీపీ పార్టీలో ఎన్నికలకు వారం ముందు తెలుగుదేశం పార్టీ తీర్థం తీసుకున్న మాజీ వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు ప్రొద్దుటూరు ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి పై అవాకులు చవాకులు పేలడం సహించమని నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని మాజీ కౌన్సిలర్ రామ సంజీవరెడ్డి, కడప టిడిపి పార్లమెంటు అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి లు హెచ్చరించారు. శనివారం ఇంచార్జ్ ప్రవీణ్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2019 ఎన్నికల తర్వాత తెలుగుదేశం పార్టీ లో అనేక పదవులు అనుభవించిన వారందరూ పార్టీకి దూరంగా వెళ్లిపోయారని, అప్పుడు యువకుడైన జీ.వి. ప్రవీణ్ కుమార్ రెడ్డి అలియాస్ ఉక్కు ప్రవీణ్ పార్టీకి ప్రాణం పోశారని,అది ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు అని అన్నారు. అధికారం ఎటువైపు వస్తుందంటే అటువైపు మల్లె నువ్వు ప్రవీణ్ కుమార్ రెడ్డి గురించి మాట్లాడేంత శక్తి ఉందా... ఆ స్థాయి ఉందా... తెలుసుకొని మాట్లాడు.. మేము అందరం 40 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీకి నిబద్ధతతో పనిచేస్తున్నామని,మాతో ప్రవీణ్ వైఎస్ఆర్సిపి కి పని చేయమని చెప్పలేదని... అలాంటిది నీలాంటి తెలుగుదేశం పార్టీపై అవగాహన లేని వ్యక్తులు మాట్లాడితే సహించే ప్రసక్తి లేదని అన్నారు. ఇలాగే వాగితే మీ ఇంటిని ముట్టడించాల్సి వస్తుందని అనంతరం తీవ్ర పరిణామాలు నీవు ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశం లో టీడీపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జీలగలు జనుములు పంపిణీకి సిద్ధం

గోపవరం మేజర్ న్యూస్: రాయితీపై పచ్చి రొట్ట విత్తనాలలో భాగంగా జీలగలు, జనుములు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని ఈ మేరకు మండల వ్యవసాయ అధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో భాగంగా మండలానికి 41క్వింటాళ్ల జనుములు, 10క్వింటాళ్ల జీలగలను కేటాయించడ మైందన్నారు.10కేజీల జీలగల పాకెట్ ధర 880రు, అలాగే 10కేజీల జనుముల పాకెట్ ధర 880రూ గా ఉందన్నారు. ప్రభుత్వ రాయితీ పోను సగం ధరకే రూ 440కే రైతుకు అందిస్తామన్నారు. భూమి విస్తీర్ణం మేరకు రైతులు గరిష్టంగా 50కేజీలవరకు పచ్చిరొట్ట విత్తనాలను పొందవచ్చు అన్నారు. అవసరమైన వారు పాస్ బుక్కులు, ఆధార్ కార్డుతో రైతు భరోసా కేంద్రాలలో డబ్బులు చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు .

# భారీ వర్షం, జలమయమైన రోడ్లు



పుల్లంపేట, మేజర్ న్యూస్బీ పుల్లంపేటలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురవడంతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ముఖ్యంగా రహదారులను నీటితో నిండిపోయి రోడ్లను వర్షపు నీరుతో కనిపించాయి. అనేక రోజులుగా భారీ ఎండలతో సతమతమవుతూ ఇంటి నుండి బయటకు వచ్చేందుకే అల్లాడుతున్న ప్రజలకు ఈ భారీ వర్షం భారీగానే ఉపశమనం కలిగించింది. ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురవడంతో పరిసర ప్రాంతాలంతా ఆహ్లాదకరంగా చల్లగా మారిపోయాయి. ఇన్నాళ్లు ఎండ వేడిమి అల్లాడిన ప్రజలు వర్షం పలకరించడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి రోజు చిన్నపాటి చిరుజల్లులతో పలకరించే వరుణ దేవుడు శనివారం సాయంత్రం మాత్రం భారీగానే ప్రతాపాన్ని చూపాడు.

# కన్నుల పండుగగా వాసవి జయంతి ఉత్సవాలు



రామాపురం మేజర్ న్యూస్: మండలంలోని నీలకంఠరావు పేట గ్రామంలో వెలిసిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం లో శనివారం వాసవి జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగినట్లు ఆలయ కమిటీ, ఆర్య వైశ్య సంఘ సభ్యులు తెలి పారు ఉదయం 5 గంటలకు ప్రార్థన గణపతి పూజ స్వస్తివాచకం అమ్మ వారికి పంచామృత అభిషేకం మంగళ హారతి కుంకుమా ర్చన మొదలైన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించినట్లు వారు తెలిపారు.

# రాళ్ల దాడి ఘటనపై ఎస్పీ ఆగ్రహం

## సీఐ, ఐదుగురు ఎస్సైలకు మెమోలు



కడప గౌస్ నగర్ లో పోలింగ్ రోజు వాళ్ల దాడి ఘటనపై ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప నగరంలోని ఐదు గురు ఎస్సైలు, సీఐకి శనివారం ఛార్జ్ మెమో జారీ చేశారు. సీఐ భాస్కర్ రెడ్డి, ఐదుగురు ఎస్సైలు రంగస్వామి, తిరుపాల్ నాయక్, మహమ్మద్ రఫీ, ఎర్రన్న, అలీఖాన్లపై శాఖాపరమైన విచారణకు ఆదేశించారు. పోలింగ్ రోజున కడపలోని గౌస్నగర్లో టీడీపీ-వైసీపీ శ్రేణుల మధ్య రాళ్ల దాడి జరిగిన విషయం తెలిసిందే.

# ఇంటర్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహం



పుల్లంపేట మేజర్ న్యూస్ పుల్లంపేట ఎస్బివిడి జూనియర్ కళాశాల నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇంటర్ విద్యార్థులకు శనివారం నాడు నగదు బహుమతులు అందజేశారు. వివిన్ ఫ్రైడ్ సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్లో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి సంస్థ అధినేత ప్రతాపరెడ్డి నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ బి వి డి విద్యాసంస్థల అధినేత నూకల శ్రీరాములు మాట్లాడుతూ మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు అందజేసి వారిని ప్రోత్స హించడం చాలా ఆనందంగా ఉందని, ప్రతాప్ రెడ్డి లాంటి వ్యక్తులు ఉన్నంత వరకు విద్యార్థులకు మంచి పోటీతత్వం ఏర్పడుతుందని ఆయన తెలియ జేశారు. వివిన్ ఫ్రైడ్ సంస్థ అధినేత ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఎవరు చదువుకు దూరం కాకూడదని, పేదరికం అసలు చదువుకి అడ్డు కాకూడదని, అందుకే ప్రతిభ ఉన్న వారికి ప్రోత్సాహం అందిస్తున్నామని, ఉన్నత విద్య చదివేందుకు ఎవరు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందు కెళ్లేందుకు భవిష్యత్తులో సహకరిస్తామని ఆయన తెలియజేశారు. ప్రిన్సిపల్ బాలాజీ రాజు మాట్లాడుతూ ఎస్బివిడి విద్యాసంస్థలో ఈ విద్యా సంవ త్సరం నుండి హైదరాబాద్ గౌతమ్ విద్యాసంస్థల వారి సహకారంతో ఎంసెట్, నీట్ కోచింగ్ తో పాటు కంప్యూటర్ కోచింగ్ ను ప్రారంభిస్తామని, ఎస్బివిడి విద్యాసంస్థల్లో చదివే ప్రతి విద్యార్థికి బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ చలమయ్య, హై స్కూల్ హెడ్ మాస్టర్ మురళీమోహన్ రెడ్డి, అధ్యాపకులు, విద్యా సంస్థ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు ఉపాధి హామీ కూలి మృతి



రాజుపాళెం,మేజర్ న్యూస్: మండల పరిధిలోని టంగుటూరు గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లిన వేంపల్లి సుబ్బరాయుడు (60) శనివారం ప్రమాదవశాత్తు మృతి చెందాడు. గ్రామం సమీపంలోని అయ్యవారి పల్లెకు వెళ్లే దారిలో చాపాడు కెసి పంట కాలువలో పూడికతీత పనులు ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్నారు. పని వద్దకు ట్రాక్టర్లు లో వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ట్రాలీ డోర్ కు ఉన్న కడ్డీ విరిగిపోవడంతో రోడ్డుపై పడిపోయిన వేంపల్లి సుబ్బరాయునికి బలమైన గాయాలు తగిలాయి. సంఘటన స్థలం వద్దనే మృతి చెందాడు. ట్రాక్టర్ల ప్రయాణిస్తున్న మరో ఇద్దరు ఉపాధి హామీ కూలీలకు స్వల్ప గాయాలయ్యాయి. మృతునికి భార్య మౌలా లమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ఉపాధి హామీ పథకం జమ్మలమడుగు క్లస్టర్ ఏపీ డి గడ్డం ఆనందం, రాజుపాళెంఏపీవో కె. లక్ష్మీనారాయణ పరామర్శించారు.మృతుని కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా చూస్తామన్నారు.

# దామతుల్లా భాషకు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే మోహన్ రెడ్డి

రామాపురం మేజర్ న్యూస్:- మండలం కర్ణపువాండ్ల పల్లెకు చెందిన దామతుల్లా భాష రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానిక నేతల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి శనివారం ఉదయం కర్ణపు వాండ్ల పల్లె చేరుకొని దామతుల్లా భాష పార్థివదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు వారితో పాటు లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ చేర్మెన్ కర్ణపు విశ్వనాథ్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి. చలామరెడ్డి తదితరులు ఉన్నారు.

# నీటి వృధాను అరికట్టే వారే లేరా




చిట్వేలు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం మండల ఉన్నతాధికారుల కార్యాలయాల మధ్యలో చిట్వేలి పట్టణానికి నీటి సరఫరా కోసం అక్కడ బోరు వేయడం జరిగింది కానీ గత కొన్ని రోజుల నుంచి నీరు వృధాగా పోతున్న పట్టించుకునే నాధుడే లేడు పర్యావరణ వేత్తలు సైంటిస్టులు భూగర్భ శాస్త్రవేత్తలు నీటిని పొదుపు చేయాలని ఘోషిస్తున్నప్పటికీ కూడా చిట్వేలి అధికారులకు విషయం తెలియకపోవడం బాధాకరము ముఖ్యంగా చిట్వేలి పంచాయతీ పరిధిలో సింగనమాల వీధి దర్గా దగ్గర వర్షం పడితే చాలు చెరువును తలపించే విధంగా నీరు నిల్వ ఉండడం అక్కడ నివసిస్తున్న ప్రజలకి చాలా ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ కూడా చిట్వేలి పంచాయతీ అధికారులు సక్రమమైన చర్యలు తీసుకోకపోవడం తీవ్ర విమర్శలు వస్తున్నాయి మండల కార్యాలయాల సముదాయం మధ్యలో వృధాగా వెళుతున్న నీటిపై ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం నిర్లక్ష్యానికి పరాకాష్ట దాదాపు 50 సంవత్సరాల తర్వాత ప్రతి నీటి బొట్టును పొదుపు చేసుకోకపోతే మానవ మనుగడకే ప్రమాదం వాటిల్లే ఉందని శాస్త్రవేత్తలు తెలియజేస్తున్నారు ప్రభుత్వం ఇంకుడు గుంతలను కుంటలను ప్రోత్సహిస్తూ అనేక చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఇంకా భారీ స్థాయిలో చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు ఇప్పటికైనా మండల ఉన్నత అధికారులు స్పందించి చిట్వేలులో మండల కార్యాలయాల సముదాయంలో వృధా అవుతున్న నీటిని అరికట్టే విధంగా స్థానిక పంచాయతీ అధికారులకు ఆదేశాలు ఇస్తారని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మురుగు నీటిని తొలగించని మున్సిపల్ అధికారులు

## స్థానిక ప్రజలతో కలిసి సీపీఐ నిరసన



మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి పట్టణ నడిబొడ్డున ఉన్న తాళ్ళవారి వీధిలో మురికినీటి కాలువలు మూసుకుపోయి మురికినీరంతా చేరడంతో ఇండ్లలోకి పోవడానికి కూడా స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని,పది రోజులు నుంచి ఉన్న మురికి నీటిని తొలగించడంలో మున్సిపల్ అధికారులు వైఫల్యం చెందారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు,మదనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి తోపు కృష్ణప్ప, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివలు ఆరోపించారు. శనివారం శ్రీ కృష్ణ రెసిడెన్సీ ఎదురుగా ఉన్న తాళ్ళవారివీధి వద్ద స్థానికులతో కలిసి మురికి నీటిని తొలగించాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మదనపల్లి పట్టణంలో చిన్నపాటి వర్షానికే పట్టణంలోని ప్రధానమైన రహదారులన్నీ చెరువులు తలపిస్తున్నాయని దీనికి ప్రధాన కారణం మురికి నీటి కాలువలపై అక్రమంగా నిరణాలే కారనణమన్నారు..మదనపల్లి పట్టణంలో మున్సిపల్ శానిటేషన్ అధికారులు అక్రమ నిర్మాణాలను గుర్తించి తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. పేదవారు సెంటు భూమి ఆక్రమిస్తే ఆగమేఘాల మీద పొయి తొలగించే మున్సిపల్ అధికారులకు పట్టణంలో మురికి నీటి కాలువలపై నిర్మించిన నిర్మాణాల జోలికి పోవడానికి భయపడు తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మురళి, ఎం.వి రమణ, ఖాదర్ భాషా, అంజాద్ భాషా, బాలాజీ, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకులు వితరణ




ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ అమ్మ హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం సాతుపల్లి గ్రామంలోని కీర్తిశేషులు నేతగాని చెన్నయ్య ఎనిమిదవ వర్ధంతి సందర్భంగ వాళ్ల పెద్ద కుమారుడు బాలచంద్ర కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణంలో మదర్ తెరిసా సేవా వృద్ధాశ్రమంలో శనివారం అన్నదాన కార్యక్రమం జరిగింది. ప్రొద్దుటూరులోని నలుగురు నిరుపేద కుటుంబాలకు ఒక నెలకు సరిపడ్డ నిత్యవసర సరుకులు అందజేశారు . తెలంగాణ రాష్ట్రంలో మాతృదేవోభవ అనాధ వృద్ధాశ్రమంలో 120 మంది వృద్ధులకు కూడా అన్నదాన కార్యక్రమం మరియు నేతగాని చెన్నయ్య పేరు మీద పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి, అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ కడప జిల్లా జనరల్ సెక్రటరీ సుధామణి మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతోమంది అనాధలకు సేవ చేస్తున్నటువంటి అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ సభ్యుల సేవలను కొనియాడారు. ముందుగా అమ్మా హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ వ్యవస్థాపక అధ్యక్షులు పెరుగు ప్రభాకర్ యాదవ్ మరియు కార్యవర్గ సభ్యులు ఎక్కడో కువైట్ దేశం లో ఉన్నా కూడా తెలుగు రాష్ట్రాలలో దాదాపుగా ఒక కోటి రూపాయలు పైచిలుకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

# ఉరి వేసుకుని విద్యార్థి ఆత్మహత్యాయత్నం



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : సెలవుల్లో ఊరికి పంపలేదని ఓ విద్యార్థి ఉరి వేసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. తంబళ్లపల్లె మండలంలో కలకలం రేపిన ఘటనపై వివరాలు మండలంలోని బలకవారిపల్లె హరిజనవాడకు చెందిన వెంకటప్ప కుమారుడు బి.శ్రీరాములు(15) కురబలకోట చేనేత నగర్లోని గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. సెలవుల్లో ఇంటిపట్టినే ఉన్న శ్రీరాములు, వాల్మీకిపు రంలోని బంధువుల ఇంటికి వెళ్లాలని ఇంట్లోని వారిని కోరగా వారు ఒప్పుకోలేదని ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. కుటుంబీకులు గమనించి వెంటనే శ్రీరాములును ఉరి నుంచి తప్పించి అతనిని మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంచడంతో తిరుపతి రుయాకు తీసుకెళ్లారు. కేసు దర్యాప్తులో ఉందని తంబళ్లపల్లి పోలీసులు తెలిపారు.

# సమ్మర్ క్యాంపులో విద్యార్థులకు శిక్షణ తరగతులు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పౌరగ్రంథాలయశాఖ ఆదేశాల మేరకు బాలబాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో వసంతపేట మునిసిపల్ హైస్కూల్ నందు నిర్వహిస్తున్న సమ్మరక్యాంపులో భాగంగా శనివారం 17 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఉపాధ్యాయురాలు యస్. నిర్మలజ్యోతివిద్యార్థులకు నీతికథలు బోధించారు. రచయిత జింకా సుబ్రమణ్యం విద్యార్థుల చేత పద్య పఠనం గావించారు. గ్రంథాలయ అధ్యాపకులు గంగాధర్ రెడ్డి విద్యార్థు లకు జిరాఫీచెస్ ఖోఖో ఆటలను నేర్పించారు విద్యార్థులు ఉత్సాహంగా శిక్షణలో పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయరికార్డు అసిస్టెంట్ ఇబ్రాంసాహెబ్, హైస్కూల్ హెడ్మాస్టర్ విద్యావతి, రెహ్మాన్ ఖాన్, సారమ్మలు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి : సీపీఐ



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అక్రమ ఇసుక రవాణా అరికట్టాలని,చెరువుల్లో అక్రమంగా మట్టి,ఇసుకను తరలిస్తున్న వారిపై పోలీసులు కేసు నమోదు చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మదనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి తోపు కృష్ణప్ప,జిల్లా కార్యవర్గ సభ్యులు యం.సాంబశివలు డిమాండ్ చేశారు. శనివారం మదనపల్లి రూరల్ వేంపల్లె పంచాయతీ నల్లగుట్టపల్లి చెరువులో అక్రమంగా ఇసుక రవాణా అరికట్టాలని సీపీఐ నాయకులు చెరువును పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేంపల్లె పంచాయతీ నల్లగుట్టపల్లి చెరువులో రాత్రి పగలు పెద్ద పెద్దబావులు జేసీబీలతో తవ్వి ఇసుకను అదే చెరువులో డంపింగ్ చేసి అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నదని స్థానిక రైతులు మదనపల్లి తహశీల్దారుకు చెప్పినా పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం కారణంగా అధికార పార్టీ నాయకుల అండదండలతో యదేచ్ఛగా ఇసుక రవాణా జరుగుతున్నదని వారు ఆరోపించారు. మైనింగ్ అధికారులు,స్థానిక రెవెన్యూ అధికారులు వీఆర్వో స్పందించి అక్రమ ఇసుక, మట్టి రవాణా అరికట్టి భూగర్భ జలాలు పెంపొందించడానికి కృష్ణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మురళి పాల్గొన్నారు.

# వైభవంగా వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతి వేడుకలు



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి. కొత్తకోట నగర పంచాయతీలోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారి జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. శనివారం ఆలయంలో శ్రీ వాసవి క్లబ్, వనిత క్లబ్, ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టు కున్నాయి. సాయంత్రం అమ్మ వారిని ఉత్సవ పల్లకిలో వైభవంగా ఊరేగించారు. అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వా హకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి, అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

# కలసపాడులో బ్రహ్మంగారి గ్రామోత్సవం

కలసపాడు మేజర్ న్యూస్.: బ్రహ్మంగారి ఆరాధన సందర్భంగా శనివారం సాయంత్రం. బ్రహ్మంగారి గ్రామోత్సవం సగిలేరు ఒడ్డున ఉన్న బ్రహ్మంగారి గుడి దగ్గర నుండి కలసపాడు పురవీధుల గుండా విగ్రహాలను ఊరేగింపు చేయడం జరిగింది. ఊరేగింపు వెంట తంబళ్లపల్లె గ్రామానికి చెందిన కోలాట బృందం కలసపాడు ప్రజలందరినీ అలరించింది. ముందుగా బ్రహ్మంగారి గుడి దగ్గర తెల్లపాడు గ్రామస్థులచే అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఆలయ నిర్వహకులు సాధు భాస్కరరావు ఆధ్వర్యంలో ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించారు.



సూర్య
19 ఆదివారం, మే 2024

# కన్నులపండుగలా శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి జయంతి

- అట్టహాసంగా అమ్మవారి పుష్పపల్లకి ఊరేగింపు
- భక్తులు, ప్రజలకు అన్నప్రసాద వితరణ

మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని అట్టహాసంగా జరుపుకున్నారు.ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరుగుతున్న సంగతి విధితమే. ఇందులో భాగంగా శనివారం అమ్మవారి జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ముందుగా శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి కన్యకలు,దంపతులచే గంగను తెచ్చే కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వస్తివాచనం కలశ స్థాపన,నవగ్రహ పూజ,అమ్మవారికి పంచామృతాభిషేకం,విశేష అలంకారం, గణపతి హెూమం నవగ్రహ హెూమం, మృత్యుంజయ హెూమం, వాసవి మాత మూలమంత్ర హెూమం, పూర్ణాహుతి, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి.ఆర్యవైశ్య యువకులచే ఆర్యవైశ్య హాస్టల్ నుండి భారీ బైక్ ర్యాలీ,పుష్పపల్లకిపై నాణేలు,బాణసంచాలతో అంగరంగ వైభవంగా అమ్మవారిని ఊరేగించారు.అమ్మవారి గుడి నుండి నెహ్రూబజార్,కమ్మవీధి, శాస్త్రీ వీధి,నెహ్రూబజార్,అప్పారావు వీధి,దక్నిపేట,ఆర్.ఆర్.వీధి,చిత్తూరు బస్టాండ్, టౌన్ బ్యాంకు సర్కిల్, సి.టి.యం.రోడ్డు ఈస్ట్ కొత్తపేట,సుభాష్ రోడ్,సాయిబాబా గుడి, సబ్ కలెక్టర్ ఆఫీస్ మీదుగా ఈ ఊరేగింపు సాగింది. మధ్యాహ్నం 1 గంటకు ఆర్యవైశ్య కళ్యాణమండపం నందు ప్రజలు,భక్తులకు



పెద్దఎత్తున అన్నప్రసాద వితరణ చేశారు.అదేవిధంగా 19వ తేదీ అమ్మవారి శయనోత్సవం,20వ తేది అమ్మవారి జయంతి ఉత్సవాలు ముగింపు కార్యక్రమం జరుగుతుందని ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలిపారు.అమ్మవారి జయంతి ఉత్సవాలకు ఆర్యవైశ్య కుల బాంధవులు,పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

## అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

మొదటిపేజీ తరువాయి

ర్యాలీలు కానీ, బాణాసంచా, సభలు, సమావేశాలు నిషేధించామన్నారు. ఇప్పటికే పులివెందుల పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో మే 13 జరిగిన ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని అందుకు అన్ని శాఖల అధికారులను, అన్ని రాజకీయ పార్టీ నాయకులను ఆయన అభినందించారు. అదే విధంగా జూన్ నాలుగు కౌంటింగ్ సందర్భంగా అందరూ పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ శంకర్ రెడ్డి, రూరల్ సీఐ బాల మద్దిలేటి, ట్రాఫిక్ సీఐ సురేష్ రెడ్డి, వేంపల్లి సీఐ చాంద్ బాషా, ఆర్కే వ్యాలీ సీఐ గోవింద్ రెడ్డి పాల్గొన్నారు,

## చంద్రబాబును కలిసిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటిలో టిడిపిని గెలిపించి బాబుకు బహుమతిగా ఇస్తాం
రాయచోటిలో టిడిపి జెండా ఎగరవేస్తున్నాం



రాయచోటి మేజర్‌న్యూస్: శనివారం నాడు హైదరాబాదులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా రాయచోటి తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కలిశారు. రాయచోటి నియోజకవర్గం లో జరిగిన ఎలక్షన్ల సరళి గురించి ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా మండిపల్లి మాట్లాడుతూ జూన్ 4వ తేదీన వేలువడే ఫలితాలలో రాయచోటిలో తెలుగుదేశం పార్టీ గెలవ బోతుందని,వైసీపీ కంచుకోటగా చెప్పుకునే రాయచోటిలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసి చంద్రబాబు నాయుడు కు బహుమతిగా ఇస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది తెలుగుదేశం పార్టీ నేనని కార్యకర్తలు నాయకులు అధైర్యపడద్దని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఏవిధంగా ముందుకెళ్లాలని రాయచోటి తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి పలు సూచనలు చేశారు..

## చెట్లు కొమ్మల మధ్యలో విద్యుత్ వైర్లు



చిట్వేలి మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల స్థాయి విద్యుత్ అధికారులు పనితీరు ప్రశంసాపరంగా ఉన్నప్పటికీ గ్రామస్థాయిలో పనిచేస్తున్న విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనబడుతుంది చిట్వేలి పాత చర్చికి ఎదురుగా ఓ భారీ వృక్షం ఎండిపోయి ప్రమాదాన్ని తలపిస్తూ ఉంది దానికి దగ్గంలోనే విద్యుత్ వైర్లు వెళుతున్నప్పటికీ కూడా అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది అలాగే చిట్వేలి రాపూరు రోడ్డులో అనేక చోట్ల విద్యుత్ వైర్లు చెట్ల కొమ్మల మధ్యలో వెళుతున్నప్పటికీ కూడా వాటిని తొలగించకపోవడం వారి నిర్లక్ష్యానికి పరాకాష్ట అని చెప్పవచ్చు అలాగే దేవ మాచుపల్లి పోలోపల్లి మధ్యలో అనేక ప్రాంతాలలో అనేక చోట్ల చెట్ల మధ్యలో విద్యుత్ వైర్లు వెళుతున్నాయి కొన్ని ప్రదేశాలలో స్తంభాలు కూడా కొద్ది వరకు ఒరిగి ఉండడం గమనించవచ్చు ఏది ఏమైనప్పటికీ మండల స్థాయి విద్యుత్ అధికారులు గ్రామస్థాయిలో పనిచేస్తున్న అధికారులకు ఆదేశాలు జరిచేసి చెట్ల కొమ్మలను తొలగిస్తారని ప్రజలు కోరుకుంటున్నారు.

## నిత్యాన్నదాన పథకానికి రూ.1,00,116 విరాళం



చక్రాయపేట. మేజర్‌న్యూస్: గండి క్షేత్రంలో శాశ్వత నిత్యాన్నదాన పథకానికి దువ్వూరు మండలం పెద్దబాకరాపురం గ్రామానికి చెందిన ఉమ్మడి ఆంజనేయులు వెంకట లక్ష్మి కుటుంబ సభ్యులు 1,00, 116 రూపాయలు విరాళం అందజేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు. వీరికి ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం, శేష వస్త్రం అందజేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి, చైర్మెన్ కావలి క్రిష్ణ తేజ తెలిపారు. ఈరోజు శనివారం కావున భక్తులు అధిక సంఖ్యలో రావడంతో క్షేత్రం కళకళలాడింది. ఆకుపూజ 138, వీఐపీ దర్శనం 200, స్పెషల్ దర్శనం 485, వాహన పూజ 76 టిక్కెట్లు, లడ్డుప్రసాదాలు 2611 అమ్ముడైనట్లు వీటిద్వారా 2,89,785 రూపాయలు ఆదాయం సమకూరినట్లు తెలిపారు.

## తెలంగాణ ఈఏపిసెట్‌లో మెరిసిన మదనపల్లె విద్యార్థిని

ఆలూరి ప్రణీతకు స్టేట్ ఫస్ట్ ర్యాంక్
జ్ఞాపికతో సత్కరించిన డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి



మదనపల్లె, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శనివారం విడుదల చేసిన ఈఏపిసెట్ ఫలితాలలో మదనపల్లి పట్టణానికి చెందిన ఆలూరి శ్రీకర్,ఆలూరి కళ్యాణిల కుమార్తె ఆలూరి ప్రణిత స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించి మదనపల్లె ఘనతను ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో చాటిచెప్పింది.త్వరలో విడుదల కానున్న నీట్ ఫలితాలలోను టాప్ ర్యాంకును సాధించి ఢిల్లీ ఎయిమ్స్ లో మెడిసిన్ చదవాలనే లక్ష్యంగా అడుగులు వేస్తున్నట్లు పేర్కొంది. ఈ సందర్భంగా మదనపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు మరియు ఏబీసీ ఫౌండేషన్ అధినేత డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ ఆలూరి ప్రణితను ఆమె స్వగృహంలో జ్ఞాపికను అందించి ప్రత్యేకంగా అభినందించారు.భవిష్యత్తులో అనుకొన్న విధంగా మెడిసిన్ పూర్తి చేసి,వైద్య వృత్తిలో మంచి పేరు ప్రఖ్యాతలు గడించాలని ఆకాంక్షించారు.ఆలూరి ప్రణిత తల్లితండ్రులు మాట్లాడుతూ తమ కుమార్తె సెకండ్ క్లాస్ నుండి ఇష్టంగా చదువుకోవడంతోపాటు జికే మరియు టాలెంట్ టెస్ట్ లలో గోల్డ్ మెడల్స్ సాధించిన విషయాన్ని గుర్తు చేశారు.ఒకటి నుండి ఎనిమిదవ తరగతి వరకు మదనపల్లిలో విద్యను అభ్యసించి అనంతరం విజయవాడలో శ్రీ చైతన్య నందు టెన్త్, ఇంటర్మీడియట్ పూర్తి చేసిందన్నారు. తమ బిడ్డకు సైన్స్ అంటే చాలా ఇష్టమని,డాక్టర్ కావాలనే ఆశయంతో ముందుకు సాగుతోందన్నారు. స్టేట్ ర్యాంకర్ ఆలూరి ప్రణిత మాట్లాడుతూ తల్లితండ్రులు సహకారం,అధ్యాపకులు ప్రోత్సాహంతో విజయవాడలో చదివి తెలంగాణ రాష్ట్రంలో ఈఏపిసెట్ రాసినట్లు తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం నేడు విడుదల చేసిన ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రంలో ఫస్ట్ ర్యాంకును సాధించడం సంతోషంగా ఉందని చెప్పారు.గుండె వైద్య నిపుణులు కావాలనే తన ఆశయాన్ని పూర్తి చేసుకునేలా ముందుకు సాగుతానన్నారు.తన విజయానికి సహకారం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## వాసవి క్లబ్,వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ



మదనపల్లె,మేజర్ న్యూస్ : వాసవి క్లబ్ మరియు వాసవి వనితా క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని రెండు క్లబ్స్ అధ్యక్షులు ఏ.శ్రీనాద్,ఏ.జ్యోతిలు కొనసాగించారు.శనివారం వాసవి జయంతిని పురస్కరించుకొని శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయానికి వచ్చిన భక్తులు అందరికి దాహం తీర్చుకోవడం కోసం చల్లని మజ్జిగను పంపిణి చేయడం జరిగింది.అంతే కాకుండా వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని మే నెల ప్రారంభం నుండి ప్రతి రోజు పట్టణంలో ఎదో ఒక ప్రదేశంలో ప్రజలకు మజ్జిగ పంపిణి కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు ఏ.శ్రీనాథ్, వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు ఏ.జ్యోతిలు మాట్లాడుతూ శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని పురస్కరించుకొని అమ్మవారి భక్తులు ఆరోగ్యంగా ఉండేలా చేయడమే అంతిమ లక్ష్యంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.అమ్మవారి జయంతి వేడు కల్లో పాల్గొనే భక్తాదులు అందరికీ మజ్జిగను అందిస్తూ వారు సేద తీరేలా సేవలు అందించామన్నారు.మే నెలలో ప్రతి రోజు ఎదో ఒక ప్రదేశంలో ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా నిర్వహిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కార్యదర్శి అమరనాథ్,కోశాధికారి ఆర్.లక్ష్మి దీపక్,జిల్లా అధ్యక్షులు కె.ప్రభాకర్ శెట్టి,ఐఈసి ఆఫీసర్లు కె.ఎస్.కృష్ణ మూర్తి, వి.వెంకటేష్ బాబు, వాసవి వనితా క్లబ్ కార్యదర్శి బి.జయశ్రీ,కోశాధికారి జి.భాను రేఖ, సభ్యులు పాల్గొన్నారు.

# తిరుపతి రెడ్డి కాలనీ వాసులందరికీ ఇళ్ల పట్టాలు ఇస్తాం

## ఆర్డీఓ ఆకుల వెంకటరమణ



పోరుమామిళ్ళ మేజర్ న్యూస్:అన్ని అర్హతలు కలిగిన ప్రతి పేద వానికి ఇంటి పట్టాలు ఇస్తామని బద్వేలు ఆర్డీఓ ఆకుల వెంకటరమణ పేర్కొన్నారు కడప జిల్లా పోరుమామిళ్ళ మండలం రంగసముద్రం పొలంలో పేదలు వేసుకున్న గుడిసెలు కాలనీని బద్వేలు ఆర్డీఓ ఆకస్మికంగా తనిఖీచేశారు కడప జిల్లా పోరుమామిళ్ళ మండలం రంగసముద్రం రెవిన్యూ పొలంలో సర్వేనెంబర్ 1008/2ఏ లోగత 13ఏళ్లుగాభారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో దాదాపు 200మందికి పైగా నీరు పేదలు గుడిసెలు నిర్మించుకొని నివాసం ఉంటున్నారు ఎండకుఎండుతూ వానకుతడుస్తూ విషపురుగుల మధ్య సహజీవనం చేస్తుండేవారు. అక్కడే వివాహాలు చేసికునేవారు మాకు ఇంటి పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని అప్పటి నుండి నేటి వరకు వచ్చిన జిల్లా కలెక్టర్లు,ఆర్డీఓలు,తహశీల్దార్ లకు రాజకీయ నేతలకు కట్టలకొద్ది దరకాస్తులు సమర్పించిన ఏఒక్కరూ స్పందించి పట్టాలు ఇచ్చిన దాఖలాలు లేవంటున్నారు కాలనీవాసులు అయితే ఇదే అదునుగా భావించిన బినామీ సొసైటీ పేరుతో అబ్దుల్ ఖాదర్ అలియాస్ లాడెన్ అనేవ్యక్తి ఈస్థలాన్ని ఏవిదంగా నైనా కబ్జా చేయాలని తన దొంగ సొసైటీలోఉన్న వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని కోర్టులో అప్పీలు చేశారు ఇదే సర్వే నెంబర్ కాకుండా రంగసముద్రం, పోరుమామిళ్ళ రెవెన్యూ పొలాల్లో ఖాలిగా ఉన్న ప్రతి సర్వే నెంబర్ భూమి పై కోర్టులో అప్పీలు చేశారు సొసైటీ పేరు పెట్టి స్థలాలువస్తాయని కొందరికి ఆశలు చూపించి లక్షల రూపాయలు తీసుకున్నట్లు బహిరంగంగా ఆరోపణలు వస్తున్నాయి. ఇది ఇలా ఉండగా తిరుపతిరెడ్డి కాలనీవాసులుఎండలకు వానలకు తట్టుకోలేక ఈమధ్యకాలంలో కూలికి వెళ్లి సంపాదించుకున్న దానికి మరికొంత అప్పు లు తెచ్చుకొని కొద్దీపాటి రేకుల షెడ్లు వేసుకొని నివాసం ఉంటున్నారు కోర్టు ఆదేశాలతో బద్వేలు ఆర్డీఓ ఆకులవెంకటరమణ పోరుమామిళ్ళ తహశీల్దార్ శిరీష తో కలిసి తనిఖీ చేశారు ఆతరువాత కోర్టులో అప్పీలు చేసిన అబ్దుల్ ఖాదర్ ను పిలిపించినా అక్కడికి రాలేదు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వ స్థలంలో ఇంతవకు ఇల్లు కట్టారు ఇక నుంచి ఇల్లు కట్టవద్దని రెవెన్యూ సబ్బంది కాలనీకి వస్తారని ఆధార్ కార్డులు,వివరాలు ఇచ్చి సహకరిస్తే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటిపట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. దళారులు, బోగస్ వాళ్ళకు డబ్బులు ఇవ్వద్దని, ప్రభుత్వం ఇంటి పట్టాలు ఇస్తామని చెప్పారు.అందరూసహకరించాలన్నారు.ఈకార్యక్రమంలో వీఆర్వో ఓబయ్య, సర్వేయర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంకుడు గుంత లా! చెత్తకుండీలా!



చిట్వేలు మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మండల కార్యాలయ సముదాయంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి తాసిల్దార్ కార్యాలయం పై భాగం పడిన నీరు ఉపాధి హామీ వెలుగు కార్యాలయంలో పైభాగమున పడిన నీరు భూమిలోకి పోవడానికి దాదాపు 70 వేల రూపాయలతో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసింది కానీ చిట్వేలి మండల వెలుగు సిబ్బందికి ఇంకుడు గుంతల యొక్క విలువ తెలుసు లేదో తెలియదు గాని ఆఫీసు ముందు బాగాన చెత్త కుండీ గావాడుకోవడం పర్యావరణవేత్తలు తీవ్ర స్థాయిలో అధికారులపై మండిపడుతున్నారు ఓ పక్క ఐక్యరాజ్యసమితి 2050 నాటికి భారతదేశంలో ఇలాగే కొనసాగితే తీవ్ర తాగునీటి సమస్య ఉద్భవిస్తుందని హెచ్చరిస్తున్న ప్రభుత్వం వీటి గురించి అనేక రకాలుగా అవగాహన కల్పిస్తూ ఉన్న ఇక్కడ అధికారులకు ఆ విషయం తెలియకపోవడం బాధాకరము మండల మెజిస్ట్రేట్ కార్యాలయం అయిన తాసిల్దార్ కార్యాలయం పరిసరాలు అపరిశుభ్రతకు ఆన వాలుగా ఉన్నాయి .ఏదిఏమైనాప్పటికీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఇంకుడు గుంతలలో చెత్త చెదారం వేయకుండా ఉంచుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది తక్షణమే ఉన్నతాధికారులు చొరవ తీసుకుని అపరిశుభ్రత తొలగిం చడంతో పాటు ఇంకుడు గుంతలు కూడా పరిశుభ్రంగా ఉంచుకుంటారని మండల ప్రజలు కోరుచున్నారు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పత్రికలలో వచ్చిన మాకేం సంబంధం లేదు అన్న రీతిలో ఉన్న ఇక్కడ అధికారులు మనసు మార్చమని భగవంతుడిని ఏడు కోవడం తప్ప ఇక్కడ అధికారులు మనసు మారేగా కాలేదు ఆఫీసు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోలేని కొంత మంది మండల అధికారులు పరిశుభ్రతపై వారికున్న అవగాహన ఇలాంటిదా ప్రజల తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు.

# వెలుగు సంస్థ నందు గ్లోబల్ యాక్సెసిబిలిటీ అవేర్నెస్ డే



మదనపల్లె,మేజర్ న్యూస్ : అమ్మచెరువుమిట్ట వద్ద గల వెలుగు సంస్థ నందు శనివారం గ్లోబల్ యాక్సెసిబిలిటీ అవేర్నెస్ డే కార్యక్రమాన్ని నిర్వహిం చారు. వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి ,ప్రిన్సిపాల్ లీనా కుమారి,సోషల్ వర్కర్ గీత ముఖ్య అతిథులుగా హాజరవ్వగా పిల్లలు,వృద్ధులు కరతాళ ధ్వనులతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా స్వీటీ మాట్లాడుతూ వికలాంగులు జనాభాలో ఎంతో మంది వున్నప్పటికి వారి రోజు వారి డిజిటల్ టెక్నాలజీ వల్ల ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని,వైకల్యం తో సంబంధం లేకుండా డిజిటల్ సేవలను ఉపయోగించుకునేలా చేయడం కోసం ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు.డిజిటల్ యాక్సెసిబిలిటీ పరిమితులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని దృశ్య,శ్రవణ, మోటార్ వంటి వైకల్యాలతో ఎన్నో సవాళ్ళతో ఇబ్బందులు అడ్డంకులు ఎదుర్కొంటున్న వారికీ ఎలాంటి ఇబ్బందులు కలిగించని విధంగా వెబ్ సైట్లు, అప్లికేషన్లను తయారు చేయడమైందన్నారు. ప్రతి ఒక్కక్కరికి డిజిటల్ ప్రపంచం లో ఉండే సమాన హక్కుప్రాముఖ్యతను తెలియజేస్తుందని విద్య, ఉపాధి, కమ్యూనికేషన్ వ్యాపారం ఇతరత్రా రంగాలలో డిజిటల్ టెక్నాలజీ చాల ముఖ్యమని తెలిపారు.పిల్లలు,వృద్దులు సిబ్బంది ప్లకార్డ్స్ పట్టుకొని ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది,పిల్లలు మరియు వృద్దులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం



బ్రహ్మంగారి మఠం మేజర్ న్యూస్ చెన్నూరు: మండలంలోని పెన్నా నది ఒడ్డున ఉన్న శివాలయంలో శనివారం మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరా ధన మహోత్సవాన్ని చెన్నూరు యూత్ లాఫింగ్ క్లబ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శివాలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనోత్స వము పురస్కరించుకొని స్వామి వారికీ అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. పూజ కార్య క్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.లోక కల్యాణార్థం వీరబ్రహ్మేం ద్రస్వామి వైశాక శుద్ధ దశమి రోజున సజీవ సమాధి కేగిన రోజును పురస్కరించుకొని ప్రతిఏటా ఆరాధన మహోత్సవాలను ఘనంగా నిర్వహిం చటం ఆనవాయితీగా వస్తోంది. శనివారం సాయంత్రం పురవీధులలో బ్యాండ్ మేళాలతో స్వామివారిని ఊరేగింపు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో అద్దంకి విశ్వనాథ్, మోహన్ రెడ్డి, సుబ్బారెడ్డి, నాగార్జున, సునీల్ భరత్,లాఫింగ్ యూత్ సభ్యులు, భక్తులు అధికంగా పాల్గొన్నారు.

# పొలం పనులు చేస్తున్న రైతులను కాటేసిన విష సర్పాలు



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : పొలం పనులు చేస్తున్న ఇద్దరిని విష సర్పాలు కాటేసిన ఘటన శనివారం మదనపల్లె మండలంలో జరిగినట్లు ఆసుపత్రి అవుట్ పోస్ట్ పోలీసుల తెలిపారు. సీటీఎంకు చెందిన రైతు చంద్రశేఖర్ రెడ్డి(40) స్థానిక అడ్డగింటివారిపల్లెలో పొలం పనులు చేస్తుండ గా పాము కాటేసింది. కుటుంబీకులు గమనించి అతన్ని వెంటనే చికిత్స కోసం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం అందించడంతో కోలుకుంటున్నాడు. అలాగే మండలంలోని టేకులపాలెం బరాలపల్లి కు చెందిన మహిళా రైతు కళావతి (35) ఊరికి సమీపంలోని వ్యవసాయ బోరుబావి వద్ద పొలం పనులు చేస్తుండగా పాము కాటేసింది. కుటుంబీకులు ఆమెను వెంటనే చికిత్స కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కౌంటింగు రోజున పటిష్ఠ బందోబస్తు ఏర్పాట్లు: కడప ఎస్పీ



కడప మేజర్ న్యూస్ :జూన్ 4న కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఇవాళ కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో పోలీస్ అధికారులతో సూక్ష్మ స్థాయిలో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. జిల్లా ఎస్పీ కౌంటింగ్లో క్షేత్ర స్థాయిలో ఎక్కడెక్కడ, ఎవరు, ఎలా విధులు నిర్వహిం చాలో ఆదేశాలిచ్చారు. జూన్ 1 నుంచి 6 వరకూ ఎలాంటి ఊరేగిం పులు, విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని ఎస్పీ తెలిపారు.

**ఈవీఎంల భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పి, జెపి**

ఈవీంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్స్ వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, జాయింట్ కలెక్టర్ సి. గణేష్‌కుమార్ శనివారం పరిశీలించారు. పోలింగ్ అనంతరం ఈవీఎం బాక్స్ లను జిల్లా కేంద్రంలోని రిమ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల మౌలానా అజాద్ ఉర్దూ నేష నల్ యూని వర్సిటీ స్ట్రాంగ్ రూమ్‌ల్లో భద్రపరిచారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద విధులు నిర్వ హిస్తున్న అధికారులకు సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.

# ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రభుత్వ ఐటిఐలో ప్రవేశానికి అర్హుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపల్ సుగుణావతి తెలిపారు. ఫిట్టర్, ఎలక్ట్రానిక్, మెకానిక్, డ్రాఫ్ట్ మాన్ సివిల్, కంప్యూటర్ కోర్సులకు దరఖాస్తులు కోరుతున్నామన్నారు. పదవ తరగతి మార్కుల జాబితా, ఆధార్ కార్డు నకలు దరఖాస్తుకు జతచేయాలని సూచించారు. జూన్ 10వ తేదీ లోపు ఐటిఐలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

## మిట్స్ కళాశాలలో ఈఏపిసెట్ - 2024 పరీక్షలు ప్రారంభం



కురబలకోట, మేజర్‌న్యూస్ : ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కొరకై ఆంధ్రప్రదేశ్ ఈఏపిసెట్ - 2024 (ఇంజనీరింగ్)ను శని వారం ప్రారంభించింది. మిట్స్ కళాశాల నందు శనివారం మొదటిరోజు ఉదయం 218 మందికిగాను 205 మంది విద్యార్థులు ఈ పరీక్షలలో హాజరై నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ పరీక్షను ఆన్లైన్ ద్వారా ఉదయం 9 నుంచి 12 నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు.ఎటువంటి అవాంఛనీయ ఘటనలు,సాంకేతిక లోపాలు తలెత్తకుండా ఈ పరీక్షా సజావుగా సాగుతున్నదని ఆయన తెలిపారు.విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వెల్లడించారు.

## నేడు శిల్పారామం, లేక్ ఫ్రంట్‌లలో సాంస్కృతిక కార్యక్రమాలు



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల లో భాగంగా ఆదివారం సాయంత్రం 5.40 గంటల నుంచి రాత్రి 8.00 గంటల వరకు డాక్టర్ వైఎస్ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్, శిల్పారామం లలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉలిమెళ్ళ లేక్ ఫ్రంట్ లో చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి కళా తరంగిణి సంస్థ రాజేష్ బాబు కళాబృందం వారి చే క్లాసికల్, జానపద మరియు వెస్టర్న్ మొదలగు నృత్య ప్రదర్శనలు ప్రద ర్శించబడునని. అలాగే శిల్పారామం లో విజయవాడ ఎక్సలెంట్ ఇన్స్టిట్యూట్ వారి నాగార్జున (ఈ.ఎం) స్కూల్, పులివెందుల వారి చిన్నారులచే డ్యాన్స్ మా స్టర్ చిట్టి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని. కావున పులివెందుల పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సదరు కార్యక్రమాలను జయప్రదం చేయవలసినదిగా ఆయన కోరారు.

## ప్రజలందరూ సంబరాలకు సిద్ధం అవ్వండి..!



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: జూన్ 4వ తారీఖున ఓట్ల లెక్కింపు రోజు వైసీపీ భారీ విజ యాన్ని సాధిస్తుందని వైజాగ్‌లో రెండవసారి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి 9వ తేదీ ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని డిస్టిక్ విజి లెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పైడిపల్లి కిషోర్ తెలియజేశారు. ప్రజల మెచ్చిన నాయకుడు ప్రజా పాలకుడు కావాలన్నదే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఉద్దేశమని అందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉన్నారని. తండ్రికి తగ్గ తనయుడుగా పథకాలు అందిస్తూ విద్య వైద్య ఆరోగ్య పరంగా ముందుకు వెళ్లే నాయకుడు మన జగన్మోహన్ రెడ్డి అని ఆయన తెలియజేశారు.

## మండుతున్న పచ్చిమిర్చి ధరలు.. కిలో రూ.120



వీరబల్లి, మేజర్‌న్యూస్ : వీరబల్లి మార్కెట్, పచ్చిమిర్చి ధరలు మండుతున్నాయి. వారం క్రితం వరకు కిలో రూ.50- రూ.60 పలికిన ధర ఇటీవల భారీగా పెరిగిం ది. బహిరంగ మార్కెట్లో ప్రస్తుతం కిలో రూ.120 వరకు పలుకుతోంది. సూపర్ మార్కెట్లు, ఆన్లైన్ యాప్స్ ఈ ధరలు మరింత అధికంగా ఉన్నాయి. వీరబల్లి రైతు బజారులో శనివారం కిలో రూ.110కు విక్రయించారు. వేసవి ప్రభావంతో పచ్చిమిర్చి సాగు తగ్గడమే ధర పెరుగుదలకు కారణం.

## వేసవి శిక్షణా శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంతకుమారి



మదనపల్లె,మేజర్ న్యూస్ : పట్టణంలోని గొల్లపల్లి సర్కిల్ నందు గల ప్రధాన శాఖ గ్రంథాలయం నందు జరుగుతున్న వేసవి శిక్షణా శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి పేర్కొన్నారు.ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ వేసవి శిక్ష ణా తరగతులందు భరతనాట్యం,సంగీతం,భగవద్గీత,స్పోకెన్ ఇంగ్లీష్, తెలుగు, అబాకస్ తదితర అంశాలను ఉచితంగా నేర్పించడం జరుగుతోం దన్నారు.అనుభవం కలిగిన విశ్రాంత ఉపాధ్యాయులచే శిక్షణ ఇస్తున్నామ న్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 7వ తేదీ వరకు జరిగే ఈ శిక్షణ శిబిరాన్ని విద్యార్థినీ,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అదేవిధంగా వేసవి శిక్షణా తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు రిటైర్డ్ అగ్రికల్ జాయింట్ డైరక్టర్ సి.చంద్రయ్య 100 భగవద్గీత పుస్తకాలు ఉచితంగా అందిం చారు.ఈ సందర్భంగా దాత చంద్రయ్య మాట్లాడుతూ పురాణాలు,ఇతిహాసాల గురించి విద్యార్థులు తెలుసుకోవాలన్నారు.అనంతరం భగవద్గీత పుస్తకాలు అందించిన దాత చంద్రయ్యకి గ్రంథాలయ అధికారిణి కృతజ్ఞతలు తెలియజేశారు.

## బైకు పై దూసుకెళ్లిన లారీ

### స్కూటరిస్టుకు తీవ్ర గాయాలు



మదనపల్లె క్రైమ్ మేజర్‌న్యూస్ :లారీ బైకు మీదకు దూసుకెళ్లి బోస్ స్కూటరిస్టు తీవ్రంగా గాయపడి పరిస్థితి విషమించిన ఘటన మదనపల్లె మండలంలో జరిగింది. తాలూకా పోలీసుల కథనం మేరకు.. మండలంలోని సీటీఎం రైల్వే గేటు వద్ద కాపురం ఉంటున్న ఎలక్ట్రిషి యన్ నౌషాద్ (35) శుక్రవారం కర్ణాటకకు వెళ్ళాడు. రాత్రంతా ఓ ఇంటికి ఎలక్ట్రిషన్ వర్క్ చేసాడు. విధులు ముగించుకుని తెల్లవారుజామున స్వగ్రా మానికి బైకులో వస్తుండగా చీకిలబైలు చెక్‌పోస్టు వద్ద లారీ దూసుకెళ్లి తీవ్రం గా గాయపడ్డాడు. బాధితున్ని స్థానికులు 108లో జిల్లా ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించారు. ప్రథమ చికిత్స అనంతరం అతని పరిస్థితి విషమించడంతో వెంటనే అతన్ని తిరుపతి రియాకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు తెలిపారు.

## ఘర్షణలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తాం

### ఎస్ఐ తులసి నాగప్రసాద్



రాజుపాళెం, మేజర్‌న్యూస్: గ్రామాల్లో ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యేంతవరకు ఎన్నికల నియ మావళి అమల్లో ఉంటుందని ఎవరైనా చిన్నపాటి ఘర్షణకు పాల్పడిన నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని రాజు పాళెం ఎస్.ఐ పి. తులసి నాగ ప్రసాద్ హెచ్చరించారు ఇదివరకే మండలంలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి ఎవరైనా ఘర్షణలు, అల్లర్లకు పాల్పడకుండా ఉండా లని తగు సూచనలు ఇచ్చామ న్నారు. ఎన్నికల సమయంలో కూడా ఎలాంటి గొడవలు జరగకుండా అన్ని రాజకీయ పార్టీ నాయకులు,ప్రజలు నుంచి మంచి సహకారం అందిం చారన్నారు.ఇదే పద్ధతి లోనేఎలాంటి గొడవలకు తావు ఇవ్వకుండా ప్రశాంతంగా ఉండాలని తెలిపారు.జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, ప్రొద్దుటూరు డీఎస్పీ మురళీధర్ ఆదేశాల మేరకు గ్రామాల్లో పర్యటించి శాంతి భద్రతలను నెలకొల్పుతున్నామన్నారు.

## జాతీయ స్థాయిలో మెడల్ సాధించిన ధృతికి అభినందనలు



కలసపాడు మేజర్‌న్యూస్: కలసపాడు మండలం దిగువ తమల పల్లె. గ్రామానికి చెందిన ఇంజనీర్ అసి స్టెంట్ పల్లె శివ కృష్ణారెడ్డి కుమార్తె ధృతికి గత రెండు రోజులుగా గోవా రాష్ట్రం లోని పనాజీలో జరుగుతున్న జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్ చాంపి యన్ షిప్ పోటీల్లో అండర్- 7-9 కేట గిరీలో దిగువ తంబళ్లపల్లెకు చెందిన చిన్నారి పల్లె ధృతి ద్వితీయ స్థానం సాధించింది. ధృతి చిన్నప్పటి నుంచి స్కే టింగ్‌లో ఆసక్తి చూపడంతో అనంతపురం జిల్లాలో గ్రామీణ నీటిపారుదల శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న తల్లిదండ్రులు పల్లె శివ క్రిష్ణారెడ్డి, పావనిలు ప్రోత్సహించారు. ఈ క్రమంలో తాలుకా, డివిజన్ స్థాయిలో ఉత్సా హంగా పోటీల్లో పాల్గొని పలు ర్యాంకులు సాధించింది. ఈ నేపథ్యంలో గతే డాది నవంబరులో విశాఖపట్నంలో జరిగిన ఏపీ రోలర్ స్కేటింగ్‌లో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి, జాతీయ స్థాయికి ఎంపికైంది. ప్రస్తుతం గోవాలో వివిధ కేటగిరీల్లో మూడు రోజులుగా జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ లో ద్వితీయ స్థానం సాధించిన ధృతికి వారి సమీప బంధువు ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి అభినందనలు తెలిపారు. రమణా రెడ్డి మాట్లాడుతూ పిల్లలలో ఉన్న ఆసక్తిని గమనించి, ఆయా రంగాలలో ప్రోత్సహించినపుడే వారి ప్రతిభ బయటపడుతుందన్నారు. పిల్లలు కూడా ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అభినందనలు తెలిపిన వారి లో మాజీ జడ్పీటీసి సభ్యుడు నందిగారి వెంకట సుబ్బారెడ్డి,పల్లె ఉమామహే శ్వర రెడ్డి,జి.వెంకటరెడ్డి,బి.గోపాల్ రెడ్డి,జి.ప్రసాదరెడ్డి,పల్లె రామక్రిష్ణా రెడ్డి,పల్లె హరిఓబుళరెడ్డి తదితరులు అభినందించారు.

## ప్రమాదవశాత్తు ఉపాధి హామీ కూలి మృతి



రాజుపాళెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని టంగుటూరు గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకం పనులకు వెళ్లిన వేంపల్లి సుబ్బరాయుడు (60) శనివారం ప్రమాదవశాత్తు మృతి చెందాడు. గ్రామం సమీపంలోని అయ్యవా రిపల్లెకు వెళ్లే దారిలో చాపాడు కెసి పంట కాలువలో పూడికతీత పనులు ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్నారు. పని వద్దకు ట్రాక్టర్లు లో వెళు తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ట్రాలీ డోర్ కు ఉన్న కడ్డీ విరిగిపో వడంతో రోడ్డుపై పడిపోయిన వేంపల్లి సుబ్బరాయునికి బలమైన గాయాలు తగిలాయి. సంఘటన స్థలం వద్దనే మృతి చెందాడు. ట్రాక్టర్ల ప్రయాణిస్తున్న మరో ఇద్దరు ఉపాధి హామీ కూలీలకు స్వల్ప గాయాలయ్యాయి. మృతునికి భార్య మౌలాలమ్మ, కుమారుడు,కుమార్తె ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ఉపాధి హామీ పథకం జమ్మలమడుగు క్లస్టర్ ఏపీ డి గడ్డం ఆనందం, రాజుపాళెంఏపీవో కె. లక్ష్మీనారాయణ పరామర్శించారు.మృతుని కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా చూస్తామన్నారు.

## సబ్సిడీపై పచ్చిరొట్టె విత్తనాలు పంపిణీ

అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి జి.రామకృష్ణయ్య మాట్లాడుతూ అట్లూరు మండలానికి ప్రభుత్వం నుండి 55 క్వింటాలు జిలుగులు, 20 క్వింటాలు జనుములను 50 శాతం రాయితీతో రైతులకు అందించుటకు మంజూరు చేశారు మండలంలోని రైతులు కావలసినవారు పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డులతో సంబంధిత రైతు భరోసా కేంద్రాలలో వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని కోరారు జిలుగలు, జనుములు10 కేజీల బ్యాగు 880/-పూర్తి ధర ఉండగా రాయితీతో440/-లతో తీసుకోవచ్చని కావలసిన రైతులు తమ వాటాను తమరు రైతు భరోసా కేంద్రంలో చెల్లించి మీ పేరును నమోదు చేసుకోవాలని తెలిపారు రైతు భూమిని బట్టి గరిష్టంగా 50 కేజీలు వరకు జిలుగలు, జనుములు తీసుకోగలరని ఆయన తెలిపారు.

సూర్య

19 ఆదివారం, మే 2024

# పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని జయప్రదం చేయండి

### పుచ్చలపల్లిసుందరయ్యను ఆదర్శంగా తీసుకోవాలి : ప్రజా సంఘాల కన్వీనర్ కె.శ్రీనివాసులు

బద్వేలు మేజర్ న్యూస్: ఈనెల 19వ తేదీ ఆదివారం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభ అన్ని శాఖలలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించాలని ప్రజాసంఘాల కన్వీనర్ కే.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనము నందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రజాసంఘాల కన్వీనర్ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య 1913-1985. ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు స్వాతంత్ర్య, సమరయోధుడు కమ్యూనిస్టు గాంధీగా పేర్కొంది సుందరయ్య తెలుగు కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు కుల వ్యవస్థను నిరసించిన ఇతను అసలు పేరు పుచ్చలపల్లి సుందర రామిరెడ్డిలోని రెడ్డి అనే కుల సూచికను తొలగించుకున్నాడు సహచరులు ఇతను కామ్రేడ్ పి.ఎస్ అనే ముద్దుగా పిలిచేవారు ఇతను నిరాడంబరతో ఆదర్శ జీవితం గడిపాడు స్వాతంత్ర సమరంలోని అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు సుందరయ్య భార్య కూడా సిపిఎం ముఖ్య నాయకురాలు తెలంగాణ ప్రజల పోరాటం దాని పాఠాలు విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు నివేదికలు రాశాడు పార్లమెంట్ సభ్యునిగా సుదీర్ఘకాలం పని చేశాడు ఆ సమయంలో పార్లమెంట్ కూడా సైకిల్ పై వెళ్లేవాడు పుచ్చలపల్లి సుందరయ్య పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం అలగానిపాడు గ్రామంలో ఒక భూస్వామి కుటుంబంలో 1913 మే 1న జన్మించాడు తండ్రి వెంకటరామిరెడ్డి తల్లి శేషమ్మ తల్లిదండ్రులు ఇతనికి సుందరరామిరెడ్డి అని పేరు పెట్టారు ఆరేళ్ల వయసులో తండ్రి మరణించాడు ప్రాథమిక విద్యను వీధి బడిలోనే పూర్తి చేశాడు తరువాత అక్క వాళ్ళ ఇంటి వద్ద ఉంటూ తిరువలూరు ఏలూరు రాజమండ్రి మద్రాసులలో చదివాడు ఇతనిని కమ్యూనిస్టు గాంధీ అంటారు పార్లమెంట్ భవనంలో సైకిల్ తో పాటు ఇతనికి సైకిల్ కూడా స్టాండ్ లో ఉండేది రాష్ట్ర విధాన సభలోనే అదే సైకిల్ ను ఉపయోగించాడు పెళ్లి చేసుకున్న తర్వాత సంతానం కలిగితే తన ప్రజాసేవకు ఆ బంధాలు బంధుత్వాలు అడ్డు తగులుతాయని పెళ్లి కాగానే కుటుంబ నియంత్రణ చికిత్స చేయించుకున్నాడు తండ్రి నుంచి వంశ వారంపర్యంగా లభించిన ఆస్తిని నిరుపేద ప్రజలకు మంచి వేశాడు 1985 మే 19న మద్రాస్ లోని అపోలో ఆసుపత్రిలో పుచ్చలపల్లి సుందరయ్య కన్నుమూశాడు హైదరాబాద్ బాగ్లింగంపల్లిలో ఆయన పేరుతో గ్రంథాలయం ఆడిటోరియం పార్కు ఏర్పాటు అయ్యాయి గాంధీజీ నిరాడంబరత ప్రకాశం వంటి ప్రజా సాహిత్యాన్ని పటేల్ వంటి పట్టుదల నెహ్రూ వంటి రాజకీయ పరిణీతి సుందరయ్యలో ఉన్నాయని పాతతరం నాయకులు



వర్ణించారు రాజకీయాలు కమ్యూనిస్టు ఉద్యమం గాంధీజీ నాయకత్వం పట్ల ఆకర్షయుడై సుందరయ్య 1930లో తన 17వ ఏట ఉన్నత పాఠశాల రోజుల్లోనే స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో ఉప్పు సత్యాగ్రహం లోను సహాయ నిరాకరణ ఉద్యమంలోనూ పాల్గొని ఖారాగారి శిక్ష అనుభవించాడు నిజామాబాద్ ఓర్షల్ స్కూల్లో ఉంచారు ఆ సమయంలో అతనికి కమ్యూనిస్టులతో పరిచయం ఏర్పడింది విడుదలయ్యాక తన స్వగ్రామంలో వ్యవసాయ కార్మికులను సంఘటితం చేయడానికి కృషి చేశాడు అమీర్ హైదర్ ఖాన్ స్ఫూర్తితో సుందరయ్య భారతీయ కమ్యూనిస్టు పార్టీలో చేరాడు అప్పటికి ఆ పార్టీ నిషేధంలో ఉంది 1930 దశకంలో దినకరన్ మహత్ జహీర్ ఈఎంఎస్ నమోదు ప్రసాద్ సోలి బాటిల్ వాలా వంటి ప్రముఖ కమ్యూనిస్టు నేతలు సోషలిస్ట్ పార్టీ జాతీయ కార్యవర్గ నిర్వహణ వర్గం సభ్యులుగా ఉండేవారు సుందరయ్య కూడా వీరితో చేరి క్రమంగా కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ కార్యదర్శి అయ్యాడు అమీర్ హైదర్ ఖాన్ అరెస్ట్ తర్వాత దక్షిణాది కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించే బాధ్యతను పార్టీ కేంద్ర కమిటీ సుందరయ్యకు అప్పగించింది ఈ సమయంలోనే కేరళకు చెందిన నంబుది ప్రసాద్ కృష్ణ పిల్లే వంటి నాయకులు కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ నుండి కమ్యూనిస్టు పార్టీలోకి మారారు ఆ విధంగా సుందరయ్య దక్షిణాది రాష్ట్రాలలో కమ్యూనిస్టు పార్టీ నిర్మించి అయి స్థాయికి తీసుకువెళ్లాడు కాబట్టి ప్రతి ఒక్కరు సుందర అయినా ఆదర్శంగా తీసుకొని పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహిళ నాయకురాలు మోక్షమ్మ రాములమ్మ,ఖైరున్ బి మస్తాన్ బి.బాలమ్మ సుబ్బమ్మ,రాణమ్మ నాగమ్మ,రత్నమ్మ డివైఎఫ్ఐ నాయకులు గంగనపల్లి నాగార్జున ఉప్పులూరు అంజనేయులు,పి.సురేంద్ర మల్లికార్జున సిఐటయు నాయకులు కొండయ్య రాజగోపాల్ వృత్తిదారుల నాయకులు సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

### ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్,జీబ్రా లైన్స్ ఏర్పాటు చేయాలి
### మదనపల్లి టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్



మదనపల్లె, మేజర్‌న్యూస్: ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రోడ్లపై ఆక్రమణలను వెంటనే తొలగించాలని మదనపల్లి టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గొల్లపూడి తిరుపతి రావు,ఉపాధ్యక్షులు వైయస్ మునిరత్నం,ప్రధాన కార్యదర్శి డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిలు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ వద్ద బహుదా కాలువపై గల వంతెనను 40 అడుగులకు వెడల్పు చేయాలన్నారు. అస్తవ్యస్తంగా తయారైన ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు.ముఖ్యంగా రోడ్లపై ఇరువైపులా ఏర్పాటు పెడుతున్న తోపుడు బండ్లను నియంత్రించాలని కోరారు.పట్టణంలోని ప్రధాన మార్గాలన్నింటిని వెడల్పు చేయాలని డిమాండ్ చేశారు.రోడ్లకి ఇరువైపులా మురుగునీటి కాలువలు మరియు ఫుట్ పాత్‌లపై వున్న ఆక్రమణలు తొలగించి పాదాచారులు రాకపోకలు సాగించడానికి వెసులుబాటు కల్పించాలన్నారు.ఈ సమస్యల పరిష్కారం కోసం మదనపల్లి టౌన్ ఎఫెక్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గడిచిన పది సంవత్సరాలుగా రాజీలేని పోరాటం కొనసాగిస్తోందని స్పష్టం చేశారు.అంతేకాకుండా ట్రాఫిక్ ఇబ్బందులను అధిగమించడం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించామని గుర్తు చేశారు.మదనపల్లి పట్టణ జనాభా,వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని సమస్య పరిష్కారంపై త్వరలో కొలువుతీరనున్న కొత్త ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండకుండా తరలివెళ్లే మార్గాలను ఏర్పాటు చేయాలన్నారు.పట్టణంలో అన్ని కూడళ్లలోను జీబ్రా లైన్స్ ఏర్పాటు చేసి,రద్దీ ప్రదేశాలలో వన్ వే పద్ధతిని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి డౌన్ ఎఫెక్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకులు వితరణ



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ అమ్మ హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా పెనగలూరు మండలం సాతుపల్లి గ్రామంలోని కీర్తిశేషులు నేతగాని చెన్నయ్య ఎనిమిదవ వర్ధంతి సందర్భంగ వాళ్ల పెద్ద కుమారుడు బాలచంద్ర కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణంలో మదర్ తెరిసా సేవా వృద్ధాశ్రమంలో శనివారం అన్నదాన కార్యక్రమం జరిగింది.ప్రొద్దుటూరులోని నలుగురు నిరుపేద కుటుంబాలకు ఒక నెలకు సరిపడ్డ నిత్యవసర సరుకులు అందజేశారు . తెలంగాణ రాష్ట్రంలో మాతృదేవోభవ అనాథ వృద్ధాశ్రమంలో 120 మంది వృద్ధులకు కూడా అన్నదాన కార్యక్రమం మరియు నేతగాని చెన్నయ్య పేరు మీద పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మీదేవి, అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ కడప జిల్లా జనరల్ సెక్రటరీ సుధామణి మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఎంతోమంది అనాథలకు సేవ చేస్తున్నటువంటి అమ్మ హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ సభ్యుల సేవలను కొనియాడారు. ముందుగా అమ్మా హెల్పింగ్ హ్యాండ్స్ కువైట్ వ్యవస్థాపక అధ్యక్షులు పెరుగు ప్రభాకర్ యాదవ్ మరియు కార్యవర్గ సభ్యులు ఎక్కడో కువైట్ దేశం లో ఉన్నా కూడా తెలుగు రాష్ట్రాలలో దాదాపుగా ఒక కోటి రూపాయలు పైచిలుకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

# గెలుపుపై ఎవరి ధీమా వారిదే...

### 78.77 జరిగిన పోలింగ్ - అత్యధికంగా జరిగిన పోలింగ్
### -ఇరువర్గాలు తమకే అనుకూలం అనుకుంటున్నా వైనం
### - కాంగ్రెస్ చీల్చిన ఓట్లు తమకు అనుకూలమంటున్న కూటమి



కాశినాయన మేజర్ న్యూస్ : నియోజకవర్గ వ్యాప్తంగా గత 13వ తేది జరిగిన సారస్వతిక ఎన్నికలలో ప్రధాన పార్టీలైన వైసీపీ,బిజెపి, టీడీపీ, జనసేన, కూటమి పార్టీలు గెలుపు తమదంటే తమదని చర్చించుకుంటున్నాయి. ఇరుపార్టీలకు చెందిన నేతలు పోలింగ్ బూత్ల వారీగా లెక్కలు వేసుకుంటూ ఎటుతిరిగి చివరకు స్వల్ప మెజార్టీతో అయినా తమదే గెలుపు అంటూ ఇరుపార్టీల నేతలు నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ విధంగా ఎన్నడూ లేనివిధంగా బద్వేలు నియోజకవర్గంలో 78.77 శాతం పోలింగ్ జరగడం కూడా ఇరుపార్టీల అభ్యర్థుల విశ్వాసాన్ని పెంచిందని చెప్పవచ్చు. నియోజకవర్గంలో 7 మండలాలు ఉండగా 4 మండలాలలో 80 నుంచి 85 శాతం పోలింగ్ జరిగింది. ఇక మిగిలిన మండలాలలో కూడా ఒక్క గోపవరం మినహాయిస్తే మిగిలిన 2 మండలాలు కూడా 78 శాతానికి పైగా పోలింగ్ జరిగింది. ఒక్క గోపవరంలో మాత్రమే 73.15 శాతం పోలింగ్ జరిగింది. అభ్యర్థులలో విశ్వాసాన్ని పెంచాయని చెప్పవచ్చు.నియోజకవర్గ వ్యాప్తంగా 2,19,290 ఓటర్లు ఉండగా 1,72, 640 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఇక తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే తమ గెలుపునకు రాజబాటలుగా నిలుస్తాయని వైసీపీ నేతలు భావిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత నియోజక వర్గ వ్యాప్తంగా అధికార కార పార్టీ నేతలు వర్గాలుగా విడిపోవడం నియోజకవర్గ వ్యాప్తంగా అధికార పార్టీనేతలు చేసిన భూ కబ్జాలు . ఆక్రమణలు, పేద బడుగు, బలహీనవర్గాలపై దాడులతో పాటు కాంగ్రెస్ పార్టీ చీల్చిన ఓట్లు తమకెంతో కలిసి వస్తాయని కూటమి నాయకులు పేర్కొంటున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ చీల్చిన ఓట్లలో కొంతభాగం కూటమికి చెందిన ఓట్లు కూడా ఉన్నాయన్న విషయం మరిచిపోరాని సంగతి. శాసనసభ ఓట్లకంటే పార్లమెంటు ఓట్లే కాంగ్రెస్ పార్టీ అధికంగా చీల్చిందన్న విషయం విస్తృతంగా చర్చ జరుగుతోంది. చివరి నిమిషంలో పెరిగిన ఓటింగ్ సరళి ప్రభుత్వ అనుకూలమని అధికార పార్టీ, వ్యతిరేకమని కూటమి నేతలు పేర్కొంటున్నారు. ఏదేమైనా కొంతమెజార్టీతో అయినా తాము గెలుస్తామని అధికార వైసీపీ అంటుంటే ఆ స్వల్ప మెజార్టీనే తమను గట్టెక్కిస్తుందని కూటమి నేతలు అంటున్నారు. ఓటర్లలో డబ్బు ప్రభావంకంటే ప్రభుత్వంపై వ్యతిరేకత బాగా పనిచేసిందని విశ్లేషకులు కూడా ఆమోదిస్తున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఇందుకు ప్రత్యక్ష నిదర్శనమని కొందరంటున్నారు. ఏదేమైనా అభ్యర్థుల జాతకాలు ఈవీఎంలలో నిక్షేపమై ఉన్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎవరి ఊహాగాలు ఎలా ఉన్నా నియోజకవర్గ ప్రజలలో మాత్రం ఇరుపార్టీల గెలుపోటములపై పందేలు జోరందుకుంటున్నాయి. కానీ, నిపుణుల అభిప్రాయం మాత్రం ఎవరు గెలిచినా అతి స్వల్ప మెజార్టీతోనే గెలుపును కైవసం చేసుకుంటామని విశ్లేషిస్తున్నారు. వాస్తవం ఏమిటో వచ్చే నెల 4వ తేదీవరకు వేచి చూడక తప్పదు.

# గోవింద నామ స్మరణలతో కదిలిన బ్రహ్మరథోత్సవం

**అశేష జన వాహిని మధ్య బ్రహ్మ రథోత్సవం వేడుకలు**

**కన్నుల పండుగలా సాగిన రథోత్సవము**



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠము నందు జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి 331 వ ఆరాధన గురుపూజ మహోత్సవంలో భాగంగా 5వ రోజు శనివారం గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి అలంకరణలతో బ్రహ్మ రథం నుండి వేలాదిమంది భక్తులకు దర్శనమిచ్చారు. కన్నుల పండుగలా నిర్వహించిన బ్రహ్మ రథోత్సవ వేడుకలను భక్తిశ్రద్ధలతో తిలకించారు. మైదుకూరు డిఎస్పి వెంక టేశ్వర్లు, రూరల్ సీఐ శ్రీనాథ్ రెడ్డి, ఆధ్వర్యంలో కాజిత ఎస్సై విద్యాసాగర్ పరిరక్షణలో సుమారు 150 మంది పోలీసు లతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఈనెల 14 నుండి ప్రారంభమైన ఆరాధన ఉత్సవాలు నేడు మహాప్రసాద వినియోగంతో ముగియనున్నట్లు, దేవాదాయ శాఖ ఏసి, మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలిపారు. గత మూడు రోజుల నుండి వాతావరణం అనుకూలించ డంతో దూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు రావడం జరిగింది. ప్రతిరోజు ఉత్సవంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఆధ్యాత్మిక కార్య క్రమాలు నిర్వహించారు. జరిగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక శ్రద్ధ యాజమాన్యం తీసుకోవ డం జరిగింది. మండల కేంద్రం నందు వివిధ సామాజిక వర్గానికి చెందిన అన్నదాన సత్రాలలో భక్తులకు అన్న దానం నిర్వహించారు. హరి కథలు, డ్రామాలు, భజనలు, ఆధ్యాత్మిక ప్రసంగాలతోపాటు భక్తులకు మంచినీరు, మజ్జిగ, ప్రసాదములు అందజేయడం జరిగింది. ఐదు రోజులపాటు జరిగిన ఆరాధన ఉత్సవాల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగింది. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల కొరకు బద్వేలు, మైదుకూరు, గిద్దలూరు డిపోల నుండి ప్రత్యేక ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించారు. పూర్వపు మఠాధి పతి శ్రీ వీరభోగ వసంత వెంకటేశ్వర స్వామి పెద్ద భార్య కుమారులు వెంకటాద్రి స్వామి భద్రయ్య స్వామి, దత్తాత్రేయ స్వామి, బ్రహ్మయ్య స్వామి, చిన్న భార్య కుమారులు గోవిందస్వామి, వరదరాజ స్వామి పర్యవేక్షణలో ఆరాధన ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం జరిగింది. భక్తులకు అందుబాటులో శ్రీ గోవింద మాంబ సదనం, శ్రీ వీర గురు సదనం, టీటీడీ గదులు, మఠం పార్కు నందు ఉన్న ధ్యాన మందిరం లాంటి సౌకర్యాలను భక్తులకు అందుబాటులో ఉంచారు. భగవంతుని సేవలో భక్తులు భక్తుల సేవలో మండలంలోని ప్రభుత్వశాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రామసముద్రం మండలంలో ఇరువర్గాల ఘర్షణ

**టిడిపి వైసిపి మధ్య రాసుకున్న వివాదం - పోలీసులకు పోటా పోటీగా ఫిర్యాదులు**

మదనపల్లె క్రైమ్, మేజర్‌న్యూస్ : దారి కాసి ఓ వర్గం ప్రత్యర్థులపై దాడికి పాల్పడగా, మరో వర్గం జరిపిన ఈదురు దాడిలో ప్రతి వ్యక్తి వర్గానికి చెందిన వారు గాయపడ్డారు. ఇరు వర్గాల పరస్పర దాడులు చేసుకుని రామసముద్రం పోలీసులకు పోటాపోటీగా ఫిర్యాదు చేశారు. శుక్రవారం రాత్రి రామసముద్రం మండలంలో చోటు చేసుకున్న ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లి మండలం మల్లెపాడు పంచాయతీ ఆవుల పల్లెకు చెందిన అన్నదమ్ములు సుధాకర్, ప్రభాకర్ ఇద్దరూ సొంత పనిమీద బైకులో శుక్రవారం రాత్రి రామసముద్రానికి వెళ్లారు. పని ముగించుకుని రాత్రి 10 గంటల ప్రాంతంలో ఇంటికి వస్తుండగా మార్గమధ్యం లోని రామసముద్రం మండలం, మాదిగ పల్లె సమీపం లోని గుడి వద్ద ఆవులపల్లెకు చెందిన ప్రసాద్ వర్గీయు లు పాతకక్షల కారణంగా దాడి చేశారు. ఎదురు దాడిలో గాయపడ్డ ప్రసాద్, చక్రపాణి, శ్రీనివాసులు, వెంకటేష్‌లు గాయపడ్డారు. గాయపడ్డ వారిని స్థానికులు మదనపల్లె జిల్లా ఆస్పత్రికి కొందర్ని, పుంగనూరు ప్రభుత్వాసుపత్రికి మరికొందరిని తరలించారు. అయితే



ఈ గొడవ ఎన్నికలకు ముందు డబ్బుల పంపిణీ విషయమై తలెత్తిన వివాదం అని సమాచారం. రామసముద్రం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# కన్నుల పండుగగా వెంకన్న కళ్యాణం

పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలో వెలసిన శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటరమణ స్వామి కళ్యాణం శనివారం సాయంత్రం స్వస్తిశ్రీ క్రోధినామ సం"ము వైశాఖ మాసము శుక్లపక్షం దశమి తిథి చంద్రుని వెలుగులో 6 గం"ల నుండి 8 గం"ల లోపల గోధూళి లగ్నం పుష్కరాంశము నందు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. ఆ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవానికి భారీగా తరలివచ్చిన భక్తులు స్వామివారి కల్యాణం తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించి తమ పిల్లపాపలను చల్లగా చూడాలని ఆ దేవదేవుని వేడుకున్నారు.



# కన్నుల పండుగగా శ్రీ వాసవి కన్యాకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలు

ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జన్మ దినోత్సవం సందర్భంగా శనివారం మండల కేంద్రమైన ఒంటిమిట్ట మెయిన్ బజార్ అమ్మవారి శాలలో వెలిసిన శ్రీ వాసవాంబకు మండల పురోహితులు ఏలేశ్వరం. గురుస్వామి శర్మ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేకంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేకువ జామున సుప్రభాత సేవతో మొదలై ఉదయం వాసవి కన్యాపరమేశ్వరి మూలవిరాట్‌కు ఉత్సవ మూర్తికి మహాగణపతి పూజ, పురుష సూక్త, శ్రీ సూక్త, లక్ష్మీ సూక్త ప్రకారంగా పంచామృత అభిషేకాలు నిర్వహించి





నూతన వస్త్రాలతో, వివిధ రకాల పుష్పాలతో, ఆభరణాలతో అలంకార ప్రాయంగా అలంకరించడం జరిగింది. అనంతరము అర్చకులు భక్తులకు ఆలయ ప్రవేశం కల్పించారు. గ్రామంలోని ఆర్యవైశ్యులందరూ ఆలయానికి వచ్చి అర్చకులు అమ్మవారికి నిర్వహించే పూజా కార్యక్రమాలు తిలకించి వారి వారి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించుకుని మంగళ హారతి, తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. సాయంకాలము అమ్మవారి సహస్రనామార్చన అష్టోత్తర కుంకుమార్చన నిర్వహించారు. రాత్రి అత్యంత వేడుకగా అమ్మవారి గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ గ్రామోత్సవంలో ఆర్య వైశ్యులు భక్తిశ్రద్ధలతో పాల్గొని గ్రామోత్సవాన్ని విజయవంతం చేశారు.

# మదనపల్లిలో నువ్వా నేనా

మొదటిపేజీ తరువాయి

కుమార్‌రెడ్డి కావడంతో అందరి దృష్టి మదనపల్లె పై పడింది. ప్రస్తుతం ఎక్కడ చూసినా మదనపల్లి నియోజకవర్గంలో పోలింగ్ నువ్వా నేనా అన్నట్లుగా జరిగిందని, ఎవరు గెలిచినా అతి తక్కువ మెజార్టీతో బయటపడతారని చర్చించుకుంటున్నారు. మదనపల్లి నియోజకవర్గానికి సంబంధించి పట్టణంతోపాటు మిగిలిన మండలాలలో కూడా పరిస్థితి హోరాహోరీగా కొనసాగింది. టిడిపి, బిజెపి, జనసేన పార్టీలు కలిసికట్టుగా పోటీ చేస్తూ ఉండడం, మదనపల్లి జిల్లా కేంద్రం చేస్తామని చంద్రబాబు హామీ ఇవ్వడంతో జిల్లా కేంద్రం అంశం మదనపల్లి వాసులలో చాలా కాలంగా సెంటిమెంట్‌గా మారిన పరిస్థితుల్లో ప్రజలు గాని ఆ సెంటిమెంట్‌ను ఉపయోగిస్తే మాత్రం టీడీపీకి విజయం సాధ్యమయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అలాగే వైసీపీలో కీలక నేతలుగా ఉన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి హవా ఈ నియోజకవర్గంలో భారీగా ఉండటంతో వైకాపాకు కూడా గెలుపుపై ధీమా పెట్టుకుంది. మరి జూన్ 4వ తేదీన వచ్చే ఫలితాలలో మదనపల్లి నుండి మైనార్టీ సామాజిక వర్గం నుండి ఎమ్మెల్యేగా ఎవరు అసెంబ్లీలో అడుగు పెడతారు వేచి చూడాలి.

**పోల్ మేనేజ్మెంట్లో వైసిపి జోరు.. టిడిపి బేజారు...**

పోలింగ్కు ముందు జరిగే పోల్ మేనేజ్మెంట్ లోను, పోలింగ్ జరిగే రోజున ఓటర్లను బూతుల వైపు తరలించే విషయంలో వైకాపా పార్టీ సూపర్ జోరు చూపించిందని, ఈ విషయంలో టిడిపి వెనుకబడిందని పలువురు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా ఓటర్లకు డబ్బులు పంపిణీలో కూడా వైసిపి భారీగానే ఖర్చుపెట్టిందని, ఆ విషయంలో కూడా టిడిపి వెనుకబడిందని, కేవలం ప్రభుత్వ వ్యతిరేకత, కూటమి బలం, జిల్లా కేంద్రం అంశంపైనే టిడిపి ముందుకు వెళ్లడంతో పోల్ మేనేజ్మెంట్లో కొంచెం శ్రద్ధ తీసుకుని ఉంటే మదనపల్లిలో టిడిపికి అనుకూల ఫలితాలు వచ్చేవని, కానీ టిడిపి వైఫల్యాలను అందిపుచ్చుకున్న వైకాపా అన్ని రకాలుగా పోల్ మేనేజ్మెంట్లో సత్తా చాటి మదనపల్లిలో ఫలితాలను నువ్వా నేనా అనేలా మార్చి వేసిందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. మరి ఎవరు విజయం సాధిస్తారో తెలియదు కానీ మదనపల్లిలో జరిగిన ఎన్నికలలో ఓటర్లు ఎటువైపు మొగ్గ చూపారు అంతుపట్టక పార్టీ నాయకులు తలలు పట్టుకుంటున్నారు.

**ఆశావహుల మొండిచేయి**

టిడిపి టికెట్ ఆశించిన చాలామంది ఆశావాహులు పైకి పనిచేస్తున్నట్టు నటిస్తూనే లోపల మాత్రం సహాయ నిరాకరణ చేశారని పలువురు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. కూటమి నాయకులు ప్రచారం చేసిన అప్పటికప్పుడు పని చేస్తున్నట్లు నటిస్తూనే చివరలో చేతులెత్తేసి టిడిపి అభ్యర్థికి మొండి చేయి చూపించినట్లు ప్రజలు కోడై కొస్తున్నారు. అనేక రోజులుగా పనిచేస్తున్న చాలామంది వ్యక్తులు ఆఖరి నిమిషంలో మొండి చేయి చూపడం టిడిపికి మైనస్ కాగా, వైసీపీలో కూడా పార్టీలో ఉంటూనే అసంతృప్తిని బయటికి వెళ్ళగక్కకుండా చాప కింద నీరులా వైసీపీకి నష్టం కలిగించే చర్యలు చాలామంది మండల స్థాయి నాయకులు చేశారని పలువురు చర్చించుకుంటున్నారు. ఇలా సొంత పార్టీ వారికే మొండి చేయి చూపిన నాయకులు పార్టీలో ఉండడంతో మదనపల్లిలో ఫలితం నువ్వా నేనా అనే పరిస్థితుల్లో ఉండనుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. మరి చూడాలి ప్రజలు జిల్లా కేంద్రం అంశానికి మొగ్గుచూపారో లేక అభివృద్ధిపై దృష్టి పెడతామన్న మాటలకు మద్దతు పలికారో

# అంజన్న పంచ లోహ ఉత్సవ విగ్రహం వితరణ

రామాపురం,మేజర్‌న్యూస్: మండలం లోని నీలకంఠరావు పేట గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి గుడికి పంచలోహ ఉత్సవ విగ్రహము ను స్థానిక కంకర మిషన్ యజమాని చంద్రశేఖర్ రెడ్డి శనివారం మధ్యాహ్నం వితరణగా ఇచ్చారు దేవాలయానికి ఉత్సవ విగ్రహం ఇవ్వడం పట్ల స్థానికులు చంద్రశేఖర్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీ మణి లక్ష్మీ దేవమ్మ కుమార్తెలు అనూష అనిల కశ్యప్ రెడ్డి యక్షిత్ రెడ్డి ఆలయ కార్య నిర్వాహకులు గడికోట మదన్ మోహన్ రెడ్డి బొల్లినేని సుబ్బరాయుడు కొండయ్య కాలప్ప మాజీ విఆర్ఓ రామసుబ్బారెడ్డి , గడికోట రాము రెడ్డి గడికోట సహదేవరెడ్డి, ఆచారి వెంకటరమణ నరసింహులు



ఆంజనేయులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.